నేటి దినపత్రిక
సూర్య
17 వ వసంతంలోకి
ఎన్టీఆర్ - కృష్ణా
మంగళవారం 14 మే 2024 పేజీలు 8

# ఓటింగ్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా ఎస్పీ

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : జిల్లావ్యాప్తంగా అన్నిచోట్ల పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరిగేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. అందులో భాగంగా పోలింగ్ ప్రక్రియను జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి



అక్కడ ఏర్పాట్లను బందోబస్తును పరిశీలించారు. ఓటర్లు గుంపులుగా ఉండకుండా ఒక క్యూ పద్ధతి ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని, చుట్టుపక్కల జనం గుమి గూడకుండా చర్యలు చేపట్టాలని అక్కడ పోలీస్ అధికారులకు తెలియజేశారు.



# అన్నీ తానై తండ్రి రుణం తీర్చుకున్న తనయి

**-ఒకే ఒక్కడు గద్దె ప్రసాద్ కి ఘన నివాళి**

**-అడుగడుగునా జన అశ్రునివాళి**

కంచికచర్ల మే 13 మేజర్ న్యూస్ ప్రజల మనిషి కంచికచర్ల ఒకే ఒక్కడు గద్దె ప్రసాద్ కి సోమవారం అత్యంత ఘనంగా అంత్యక్రియలు జరిగాయి సార్వత్రిక ఎన్నికలు సమయం అయినప్పటికిని జనం అశేషంగా తరలివచ్చారు దూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రముఖులు ప్రసాద్ భౌతికయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఆయనకు ఇద్దరు కుమార్తెలన్న విషయం విధితమే చిన్న కుమార్తె అయిన కీర్తి ప్రసాద్ అంత్యక్రియలను నిర్వర్తించింది అన్నీ తానై తన తండ్రికి తల కొరివి పెట్టి రుణం తీర్చుకుంది.






# ప్రశాంతంగా ఎన్నికల పోలింగ్

- చెదురుమదురు సంఘటను తప్పితే అన్ని చోట్ల ప్రశాంతం
- వీల్‌చైర్‌లో వచ్చి ఓటుహక్కును వినియోగించుకున్న వృద్ధులు
- ఉదయం నుంచే బారులు తీరిని ఓటర్లు
- ఎటువంటి సంఘటనలు జరుగకుండా అధికారులు చర్యలు

చెదురుమదురు సంఘటనలు తప్ప ఎన్నికల పోలింగ్ ప్రశాతంగానే జరిగిందని చెప్పవచ్చు. ఎన్‌టిఆర్,కృష్ణ రెండు జిల్లాలో కూడా చిన్న,చిన్న సంఘటనలు తప్పితే చెప్పుకోతగ్గ సంఘటనలు జరగలేదు.పోలింగ్ ప్రక్రియ మొదలైందగ్గరనుంచి ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోడానికి క్యూలైల్లో నిల్చోవడం కనిపించి.ఈ రెండు జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు జిల్లా ఎన్నికల అధికారులు,జిల్లా ఎస్పీలు చర్యలు చేపట్టారు. ఎవోకొన్ని పోలింగ్ బూతుల వద్ద ఇవిఎంలు కొద్దిసేపు మొరాయించాయి.అయితే అధికారులు చొరవచూపి వాటిని సరిచేయడంతో ఎదావిధిగానే పోలింగ్ జరిగింది.కాగా వృద్ధులు, స్త్రీ,పురుషులు తమ వోటు హక్కును వినిగోగించుకోవడానికి బారులుతీరి క్యూలైల్లో నిల్చునిఉన్నారు.కొన్ని ప్రాంతాల్లో నడవలేని వారిని వారి బంధువుల సహాయంతో కూర్చీల్లో తీసుకువచ్చి వారి వోటు హక్కును వినియోగించుకోవడం కనిపించింది.

**కొత్త మల్లవల్లిలో ఎన్నికల సరళిని పరిశీలిస్తున్న ఆళ్లపై**

# దాడి చేసిన వైసీపీ అనుచరులు

తీవ్రంగా ఖండించిన గన్నవరంలో పోటీ చేసిన అభ్యర్థులు, ప్రజాప్రతినిధులు

హనుమాన్ జంక్షన్, మే 13, మేజర్ న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఎన్నికల్లో భాగంగా గన్నవరం అసెంబ్లీ ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున నిలబడిన పొట్లూరు రవీంద్ర కుమార్ కి ఎన్నికల ఏజెంట్ గా ఆళ్ల వెంకట గోపాలకృష్ణరావు వ్యవహరిస్తున్నారు. సోమవారం ఉదయం పోలింగ్ సరళిని పరిశీలిస్తూ రంగన్నగూడెం, సింగన్నగూడెం, మల్లవల్లి



గ్రామాలలో పరిశీలించిన అనంతరం కొత్త మల్లవల్లి గ్రామంలోని పోలింగ్ స్టేషన్ నెంబర్ 191 కి వెళ్ళటం జరిగింది. అప్పటికే ఆ పోలింగ్ బూత్ లో వైఎస్ఆర్సిపి కి పోలింగ్ బూత్ ఏజెంట్ గా వ్యవహరిస్తున్న వైసీపీకి చెందిన ఎంపీటీసీ సభ్యుడు షేక్ తానిషా మల్లవల్లి ఇండస్ట్రియల్ కారిడార్ లో నివసిస్తున్న 50 మంది ఓటర్లు పోలింగ్ జరగకుండా ఆపేసి వారి ఆధార్ కార్డులు సరి చూడాలని వారికి స్థానికతలేదని ఎదేదో మాట్లాడి ఆపడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఎన్నికల ఏజెంట్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు పోలీస్ స్టేషన్ కి వెళ్ళి ఓటింగ్ సరళి పరిశీలించి పోలింగ్ ఆఫీసర్ తో ఎందుకు ఆపారని అడగడం జరిగింది... కొంత అవగాహన లోపం ఉందని, ఇప్పుడు ఎపిక్ కార్డు ఉన్న వారందరికీ పోలింగ్ చేయడానికి ఇప్పుడు అనుమతిస్తామని తెలియజేశారు. దీనిమీద ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎవరి ఓటూ ఆపటానికి ఎవరికీ అధికారం లేదని, ఓటు ఉన్న వాళ్ళందరూ ఓటు హక్కు వినియోగించుకోవటానికి అవకాశం ఇవ్వాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. అనంతరం కొత్తమల్లవల్లి నుంచి బాపులపాడు మండలం లోని ఇతర గ్రామాలకు ఎన్నికల సరళిని పరిశీలించడానికి ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు బయలుదేరగా వైసిపి కి సంబంధించిన గుండాలు షేక్ రఫీ, షేక్ వల్లి, షేక్ మౌలాలి, ఎంపీటీసీ సభ్యుడు షేక్ తనీషా, షేక్ అల్లాభక్షు మరో 30 మంది గుండాలు కారు ఎక్కగానే గోపాలకృష్ణారావు మీద మూకుమ్మడి దాడి చేసి ఆయన చొక్కా చింపివేసి, బయటికి లాగడానికి తీవ్రంగా ప్రయత్నించి, 'నిన్ను చంపుతా నా కొడకా' అని తరువాయి 2లో..

# ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా కలెక్టర్




మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : సాధారణ ఎన్నికలు - 2024 సందర్భంగా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సతీసమేతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సోమవారం మధ్యాహ్నం ఆయన నగరంలోని స్థానిక సెయింట్ ఫ్రాన్సిస్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో గల తరువాయి 2లో..

## (మొదటిపేజీ తరువాయి)
## దాడి చేసిన వైసీపీ అనుచరులు

బెదిరించి, కారు అద్దాలు పగలగొట్టారు. చొక్కా చింపి భయభ్రాంతులకు గురిచేసి గోపాలకృష్ణారావు మీద కర్రలతో రాడ్లతో దాడి చేశారు. ఇదే కార్లో ఉన్న గోపాలకృష్ణారావు టీం సభ్యులు దాన్ని అడ్డుకోగా ఈ సంఘటన జరుగుతుండగా ఫ్లైయింగ్ స్క్వాడ్ పోలీసులు వచ్చి అడ్డుకుని వారిని చెదరగొట్టి కొత్త మల్లవల్లి నుంచి సురక్షితంగా బయటికి పంపడం జరిగిందని గోపాలకృష్ణ పేర్కొన్నారు. తర్వాత వీరవల్లి పోలీస్ స్టేషన్ చేరుకున్న ఆళ్ళ గోపాలకృష్ణారావు ఈ ఘటన మీద కఠినమైన చర్యలు తీసుకోవాలని వీరవల్లి ఎస్సై చిరంజీవికి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. వీరవల్లి పోలీస్ స్టేషన్ లో ఉన్న ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావును మండల టిడిపి అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కళ్యాణి స్థానిక ప్రజాప్రతినిధులు వీరవల్లి ఎంపిటిసి సభ్యుడు అమృతపల్లి సూర్యనారాయణ, వీరవల్లి మాజీ సర్పంచ్ నందమూరి కృష్ణప్రసాద్, గుండపనేని ఉమావరప్రసాద్, మొవ్వా వేణుగోపాల్, కసుకుర్తి



అర్జునరావు, కొలుసు రాంబాబు, మందాడి రవీంద్ర తదితరులు కలిసి సంఘీభావం తెలియజేశారు. అనంతరం ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు వీరవల్లి నుంచి మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో దాడులకు అవకాశం లేదని, వైసిపి పార్టీ గన్నవరంలో ఓడిపోవడం ఖాయమని, ఈ ఓడిపోయే దశలోనే ఒక ఫ్రస్టేషన్లో ఉండి గన్నవరంలో నిలబడిన ప్రతిపక్షపార్టీ అభ్యర్థులమీద, ఏజెంట్ లమీద దాడి చేస్తున్నారని, ఈరోజు జరుగుతున్న శాసనసభ ఎన్నికల్లో గన్నవరం నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థికి పరాజయం తప్పదని ఖరాఖండిగా తెలియజేశారు. ఈ ఘటనలో తనపై హత్యా ప్రయత్నం చేసిన కొత్త మల్లవల్లి గ్రామానికి చెందిన వైసీపీ గూండాలపై కఠిన చర్యలు తీసుకోవాలని గన్నవరం రిటర్నింగ్ అధికారి గీతాంజలి శర్మకు విజ్ఞప్తి చేశారు. వీరవల్లి ఎస్ఐ కి ఇచ్చిన పిర్యాదు ప్రతిని కృష్ణాజిల్లా ఎన్నికల అధికారి, కృష్ణా కలెక్టర్ బాలాజీకి, కృష్ణా ఎస్పీ మచిలీపట్నం కు, డిఎస్పీ గన్నవరం కు పంపి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా కలెక్టర్

పోలింగ్ బూత్ నంబర్ 53లో ఆయన సతీసమేతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ క్రమంలో క్యూ లైన్ లో కాకుండా ముందుకు వెళ్లి ఓటు వేయాలని వరుస క్రమంలో ఉన్న ఇతర ఓటర్లు కలెక్టర్ ను కోరినప్పటికీ ఆయన స్వయంగా క్యూలైన్ లో నిలబడి ఓటువేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు చాలా విలువైనదని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన ఓటర్లను కోరారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే

నందిగామ, మే 13, మేజర్ న్యూస్:నందిగామ : ఏపీ లో పార్లమెంట్, అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ నిర్వహించారు. సోమవారం ఉదయం పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. నందిగామ ఎమ్మెల్యే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ



అభ్యర్థి డాక్టర్ మొండితోక జగన్మోహన్రావు తన ఓటు హక్కును వినియోగించుకొని అనంతరం చందర్లపాడు, నందిగామ, కంచికచర్ల, వీరుల పాడు మండలాలు పర్యటించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలోన వైఎస్ఆర్ సీపీ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గన్నవరంలో టీడీపి, వైసీపీ కార్యకర్తల మధ్య తోపులాట

గన్నవరం,మే 13, మేజర్ న్యూస్:కృష్ణా జిల్లా గన్నవరం మండలం ముస్తాబాద్ వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. వైకాపా అభ్యర్థి వల్లభనేని వంశీ, తెదేపా అభ్యర్థి



యార్లగడ్డ వెంకట్రావు వర్గీయులు మధ్య తోపులాట జరిగింది. రాళ్లు, చెప్పులతో పరస్పరం దాడిచేసుకున్నారు. సమీపంలో అటు వల్లభనేని వంశీ,ఇటు యార్లగడ్డ వెంకట్రావు తమ కార్లలో ఉండగాఘటన జరిగింది. ఇరువర్గాలను సర్ది చెప్పిపోలీసులు పంపించేశారు.

## ఓటుహక్కు వినియోగించుకున్న పేర్నినాని,కుటుంబ సభ్యులు

మచిలీపట్నం, మేజర్న్యూస్ : మచిలీపట్నం హిందూ కళాశాలలోని 14వ బూత్లో ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే పేర్ని నాని, జయసుధ దంపతులు, వైఎస్ఆర్సిపి అభ్యర్థి పేర్ని కిట్టు బాబు.



# ఓటు హక్కు వినియోగించుకున్న తంగిరాల సౌమ్య

నందిగామ, మే 13, మేజర్ న్యూస్,: ఎన్డీఏ కూటమి అభ్యర్థి శ్రీమతి తంగిరాల సౌమ్య తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. నందిగామ నియోజకవర్గ కేంద్రం స్థానిక జిల్లా పరిషత్ (జడ్పీ) హైస్కూల్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రానికి కూటమి టీడీపీ అభ్యర్థి తంగిరాల సౌమ్య తన కుటుంబ సభ్యులతో కలిసి వచ్చారు. ఓటు వేసేందుకు ఓటర్లు ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద క్యూ కట్టారు.కూటమి అభ్యర్థి తంగిరాల సౌమ్య నియోజకవర్గంలో నందిగామ టౌన్ అంబర్ పేట, కంచికచర్ల పట్టణం వీరులపాడు మండలాల్లో పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# చల్లపల్లి మండలంలో ప్రశాంతంగా ఓటింగ్

### చల్లపల్లిలో ఓటువేసిన మాజీ ఎమ్మెల్యే పాటూరు రామయ్య

చల్లపల్లి, మేజర్ న్యూస్ మే 13 : సార్వత్రిక ఎన్నికలు చల్లపల్లి మండలంలో సోమవారం ప్రశాంతంగా జరిగాయి. మండలంలో 50 పోలింగ్ బూత్లలో ఎన్నికలు జరుగ్గా ఎన్నికలు పూర్తి ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. లక్ష్మీపురం శివారు పుచ్చగడ్డ గ్రామంలో రాత్రి 8గంటల వరకు పోలింగ్ జరుగగా, పాగోలు బూత్ లో ఏడు గంటల వరకు పోలింగ్ జరిగింది. ఉదయం చల్లపల్లి జేబీ స్కూల్ లోని ఓ బూత్లో,



వక్కలగడ్డలోని మరో బూత్లో పోలింగ్ అరగంట ఆలస్యంగా ప్రారంభమైంది. చల్లపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లోని పోలింగ్ బూత్లో మాజీ ఎమ్మెల్యే పాటూరు రామయ్య ఓటు హక్కు వినియోగించు



కున్నారు. మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలసౌరి, ఎమ్మెల్యే సింహాద్రి రమేష్బాబు, అవనిగడ్డ నియోజకవర్గ కూటమి అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్లు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. చల్లపల్లి మండలం ఆముదార్లంకలో అత్యధికంగా 89శాతం పోలింగ్ నమోదైంది. ఇక్కడ 819 మంది ఓటర్లకు గాను 729 మంది తమ ఓటు ఎ ా క ు న ు వినియోగించుకున్నారు. చల్లపల్లి మండలం పాగోలులోని మూడు పోలింగ్ కేంద్రాల్లో 2484 మంది ఓటర్లకు గాను 2187 మంది ఓటు హక్కును వినియోగించుకోగా 88 శాతం పోలింగ్ నమోదైంది. ఎన్నికలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంతంగా ముగియటంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు.



## నందిగామలో కేశినేని శివనాథ్ పోలింగ్ కేంద్రాల సందర్శన



నందిగామ, మే 13, మేజర్ న్యూస్: మండలంలోని జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని జొన్నలగడ్డ గ్రామం లో ఎన్డీఏ కూటమి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేసినేని శివనాథ్ (చిన్ని) జిల్లా పరిషత్ పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు, పోలింగ్ కేంద్రంలో మాజీ ఎంపీపీ మన్నే కళావతి, గ్రామ సర్పంచ్ లగడపాటి పుష్ప రేణి లు తమ ఓటు హక్కు వినియోగించుకున్న వారిని కేశినేని శివనాథ్ పలకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు వేసిన కొల్లు రవీంద్ర

మచిలీపట్నం,మేజర్న్యూస్:మచిలీపట్నం నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కొల్లు రవీంద్ర తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. సర్కిల్ పేటలోని మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్ లో ఏర్పాటు చేసిన 116వ నెంబర్ పోలింగ్ బూత్ లో రవీంద్ర ఓటు వేశారు. రవీంద్రతోపాటు ఆయన సతీమణి నీలిమ, కుమారుడు పునీత్ కూడా ఓటు హక్కు వినియోగించుకున్నారు. ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని రవీంద్ర పిలుపునిచ్చారు.



# చెదురు,మదురు,సంఘటనలు తప్ప పోలింగ్ ప్రశాంతం సంపూర్ణం

పెడన, మేజర్ న్యూస్‌బీ చెదురు, ముదురు సంఘటనలు, కవ్వింపు చర్యలు తప్ప పోలింగ్ ప్రశాంతంగా సంపూర్ణంగా జరిగింది .ఓటర్లు తెల్లవారుజామునండి పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్లో బారులు తీరి ఉన్నారు. కొన్ని పోలింగ్ కేంద్రాలలో ఈవీఎంలు నిదానం అవ్వటంతో ఓటర్లు తీవ్ర



ఇబ్బందులు ఎదుర్కొన్నారు .గంటల తరబడి క్యూ లైన్ లో నిలబడి ఎండ తీవ్రతకు తట్టుకోలేక స్పృహ తప్పి పడిపోయిన సంఘటనలు కూడా ఉన్నాయి. పోలింగ్ సమయం ముగిసే సరికి సుమారు 65%శాతం పోలింగ్ నమోదయిందని ఎన్నికల అధికారి తెలిపారు .కొన్ని పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ సమయం ముగియగానే గేట్లు తాళాలు వేసిన తర్వాత పోలింగ్ కేంద్రాల లోపల ఓటర్లు క్యూలైన్లో బారులు తీరి ఉన్నారు. ఈవీఎంలు మొరాయించటం, నిదానంగా ఉండటం వల్ల ఓటర్లు తీవ్ర ఇబ్బంది లకు గురయ్యామని వాపోయారు. ఎన్నికల అధికారులు మౌలిక వసతులు కల్పించడంలో కూడా పూర్తిగా విఫలమయ్యారని ,వృద్ధులకు వీల్ చైర్లు కూడా పోలింగ్ కేంద్రాల వద్ద లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు . దీంతో కొంతమంది యువకులు ప్లాస్టిక్ కుర్చీలలో



వృద్ధులను పోలింగ్ కేంద్రాల వద్దకు మోసుకుంటూ వెళ్లి ఓటు వేయించిన సంఘటనలు పట్టణంలో కొన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. నియోజకవర్గ వైసిపి అభ్యర్థి ఉప్పాల రమేష్ (రాము) టిడిపి జనసేన బిజెపి కూటమిల అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్ తమ



ఓటు హక్కును వినియోగించుకున్నారు. పెడన మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగ కుమారి ప్రసాద్ కుటుంబ సమేతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు పద్మజాకుమారి వేణుగోపాలరావు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఉప్పాల హారికా రాము పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.

# కంచికచర్ల మండలంలో ఎన్నికల ప్రశాంతం

కంచికచర్ల మే13,మేజర్ న్యూస్ :కంచికచర్ల మండలంలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ఉదయం ఏడు గంటలకే పోలింగ్ ప్రారంభం కావాల్సి ఉండగా, పలుచోట్ల అరగంట ఆలస్యంగా పోలింగ్



ప్రారంభమైంది. పలుచోట్ల ఈవీఎం మిషన్లు సీల్ వేయటం, వివి పాట్ లు మాక్ పోలింగ్ తర్వాత జీరో  చేయటంలో పలుచోట్ల సమయం తీసుకోవడంతో అక్కడక్కడ పోలింగ్ లేట్ అయింది. వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా ఉదయాన్నే ఎండ వేడి ఎక్కక ముందే ఓట్లు వేయాలనే కోరికతో పలు పోలింగ్ కేంద్రాల్లో ఉదయాన్నే ఓటర్లు బారులు తీరారు. ఉదయం లైన్లో వేచి ఉన్నవారు ఓటు వేసి బయటకు రావటానికి రెండు గంటల పైగా సమయం పట్టింది. ఉదయం 8 గంటల నుంచి పోలింగ్ వేగం అందుకుంది. స్థానిక పోలీసులతోపాటు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన రిజర్వ్ పోలీస్ బలగాలు పోలింగ్ కేంద్రాల వద్ద మోహరించి ఉండటంతో ఎన్నికల ప్రశాంతంగా సజావుగా జరిగాయి. ప్రధాన పార్టీల అభ్యర్థులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్, తెలుగుదేశం కూటమి అభ్యర్థిని తంగిరాల సౌమ్య తదితర పార్టీల అభ్యర్థులు మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. పలు చోట్ల వృద్ధులు వికలాంగులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. సాయంత్రం 6 గంటల వరకు అధికారులు అందించిన సమాచారం ప్రకారం నియోజకవర్గం మొత్తం మీద 72.72 శాతం ఓటింగ్ మాత్రమే నమోదయింది. కంచికచర్ల విజయ రాణి హైస్కూల్ బూత్ నెంబర్ 201లో రాత్రి 7 గంటలు దాటిన తర్వాత కూడా ఇంకా పోలింగ్ కొనసాగుతూనే ఉంది. మండలంలో పలుచోట్ల సైతం పోలింగ్ కొనసాగుతున్నట్లు సమాచారం.



# తమ ఓటు హక్కును వినియోగించుకున్న వైసిపి, టిడిపి ,కాంగ్రెస్, స్వతంత్ర ,అభ్యర్థులు

పెడన ,మేజర్ న్యూస్‌బీ ప్రజాస్వామ్య దేశంలో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరుతూ వివిధ పార్టీల నియోజకవర్గ శాసనసభ అభ్యర్థులు కోరారు. దీనిలో భాగంగా అభ్యర్థులు కుటుంబ సమేతం గా తమ ఓటు హక్కును వినియోగించుకుంటూ ప్రతి ఒక్కరు ప్రజాస్వామ్య దేశంలో తమ ఓటు హక్కును వినియోగించుకుని సరైన అభ్యర్థిని ఎన్ను కోవాలని కోరారు. టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి పార్టీల శాసనసభ అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్ బంటుమిల్లి మండలం నాగేశ్వరరావు పేటలో తమ ఓటు హక్కును కుటుంబ సమేతంగా వినియోగించుకున్నారు .అలాగే వైసిపి శాసనసభ అభ్యర్థి ఉప్పాల రమేష్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పల హారిక మండల పరిధిలోని కుదూరు గ్రామంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూర గడ్డ వేదవ్యాస్ గూడూరు మండలం కంకటావ గ్రామంలో కుటుంబ సమేతంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శాసనసభ అభ్యర్థి సొంటి నాగరాజు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పెడన మండల పరిధి బల్లి పరువు గ్రామంలో స్వతంత్ర అభ్యర్థి సమ్మెట వెంకన్న బాబు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పెడన మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగకుమారి ప్రసాద్,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు పద్మజాకుమారి వేణుగోపాలరావు లు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రజాస్వామ్యం దేశంలో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని వీరందరూ ఓటర్లను కోరారు.

# పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన ఓటర్లు

**-ఓటు వేయడానికి గంటకు పైగా సమయం**
**-కనీస ఏర్పాట్లు లేవని ఓటర్ల ఆవేదన**
**-పోలింగ్ కేంద్రాల వద్ద పోటాపోటీగా నాయకుల ప్రచారం**
**-నియోజకవర్గంలో పలు పోలింగ్ కేంద్రాలు రాత్రి ఏడు గంటల వరకు పోలింగ్**
**-అవాంఛనీయ సంఘటనలో జరగకుండా పోలీసుల పర్యవేక్షణ**

నందిగామ, మే 13, మేజర్ న్యూస్: నియోజక వర్గంలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించారు. ఉదయం నుంచి పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. కనీస వసతి ఏర్పాటు చేయలేదని ఓటర్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదాపు అన్ని పోలింగ్ కేంద్రాలు ఓటు వేయడానికి గంట సమయం పడుతుంది. ఓల్డ్ ఉమెన్స్ పాలిటెక్నిక్ ట్రైనింగ్ సెంటర్లో (మధిర రోడ్లో ) ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం చాలా ఇరుకుగా గాలి వెలుతురు లేకుండా ఏర్పాటు చేయడంతో వందల మంది ఒకేసారి రావడంతోఓటర్లు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఉదయం నుంచి ఏజెంట్లు అధికారులు ఎన్నికలు



విధులు నిర్వహించే పోలీసులు అవస్థలు పడ్డారు.ఇంత ఇరుకుగా ఉన్న కేంద్రాన్ని ఎలా ఏర్పాటు చేశారని ఓటర్లు మండిపడుతున్నారు. అనారోగ్యంతో ఉన్నవాళ్లు, మొదటిసారి ఓటువేసే వారు, చిన్నపిల్లల తల్లులు అవస్థలు పడ్డారు.గాలి లేక చెమటతో బట్టలన్నీ తడిసిపోయాయి.ఇలాంటి ఎన్నికలను ఎప్పుడు చూడలేదని అధికారులను దుయ్య బడుతున్నారు.డాన్ బాస్కో బాయ్స్ హైస్కూల్లో జరిగినప్పుడే బాగుందని ఇంత ఇరుకు స్థలంలో ఎలా పెట్టారు అని అధికారులను ప్రశ్నించారు. పట్టణంలో పలు పోలింగ్ కేంద్రాలలో చిన్న చిన్న సంఘటనలు మినహా అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎన్నికల నిర్వహించారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న అబ్దుల్ మతీన్

మచిలీపట్నం,మేజర్‌న్యూస్: మచిలీపట్నం లో ఓటు హక్కును



వినియోగించుకున్న అసెంబ్లీ ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థి అబ్దుల్ మతీన్.

## ఓటును వినియోగించుకున్న బిజెపి నాయకుడు వెంకట గజేంద్రరావు

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : మచిలీపట్నం లో పోలింగ్ స్టేషన్ 129 ముస్తాన్ పేట రాంజీ హై స్కూల్ నందు ఓటు వేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ



సభ్యులు పంతం వెంకట గజేంద్ర రావు.

## ఓటును వినియోగించుకున్న మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సత్యనారాయణ

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : స్థానిక మచిలీపట్నంలోని కానూరు గ్రామం నందు ఉన్నటువంటి 3 పోలింగ్ బూత్ లో తమ ఓటు హక్కును వినియోగించుకున్న కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సత్యనారాయణ.

